


మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 210 | పేజీలు : 8 | వెల : రూ.2/- | 12-04-2024 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## వాళ్ల సొంతగడ్డపైనే ఉగ్రవాదుల్ని లేపేస్తున్నాం ప్రధాని సంచలన వ్యాఖ్యలు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన తమ ప్రభుత్వ హయాంలో మన దేశ భద్రతాబలగాలు ఉగ్రవాదుల్ని వాళ్ల సొంత గడ్డపైనే హతమారుస్తున్నాయని గురువారం అన్నారు. సుస్థిర ప్రభుత్వం ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను దేశ ప్రజలు చూశారని మరోసారి మోడీ సర్కార్ రావాలనే ప్రతిధ్వనులు దేశవ్యాప్తంగా వినిపిస్తున్నాయని అన్నారు.దేశంలో బలహీనమైన, అస్థిర ప్రభుత్వాలు ఉన్నప్పుడల్లా శత్రువులు ప్రయోజనం పొందారని, ఉగ్రవాదం విస్తరించిందని, కానీ బలమైన మోడీ




ప్రభుత్వంలో మన బలగాలు వారి సొంత గడ్డపైనే ఉగ్రవాదుల్ని హతమారుస్తున్నాయని చెప్పారు. అవినీతిపరులు దేశాన్ని దోచుకోకుండా అడ్డుకున్నానని, అందుకే తనపై వారంతా కోపంగా ఉన్నారని అన్నారు. భారత్ గతంలో కన్నా బలంగా మారిందని, త్రివర్ణ పతాకం

2..

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించిన చైనా

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చైనా-ఇండియా సరిహద్దు సమస్యలపై మాట్లాడారు. సరిహద్దుల్లో ఉన్న సుదీర్ఘమైన పరిస్థితిని పరిష్కరించాలని చెప్పారు. సరిహద్దు వివాదాల కారణంగా ఇరు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను సాధారణీకరించడంపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ కంట్రీ చైనా గురువారం



2..

## లక్ష కోట్ల భారీ స్కామ్.. దేశంలోనే టాప్ మహిళా వ్యాపారవేత్తకు మరణశిక్ష

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- మన దేశంలో ఆర్థిక నేరాలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వందలు, వేల కోట్లు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుని వాటిని ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారి జాబితా పెద్దగానే ఉంది. అయితే వారి ఆస్తులను వేలం వేయడం, ఇతర దేశాలకు పారిపోయిన వారిని తిరిగి దేశానికి రప్పించేందుకు ప్రభుత్వాలు అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నా అవి ఫలించడం లేదు. ఇక వారిపై నమోదైన కేసులు ఏళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారవుతోంది. తాజాగా ఒక దేశంలో ఏకంగా లక్ష కోట్ల విలువైన మోసం బయటపడింది. ఈ నేరం కోర్టులో రుజువు కావడంతో ఓ బిజినెస్ ఉమెన్‌కు



మరణశిక్ష పడింది.వియత్నాం కోర్టు ఈ సంచలన తీర్పు వెలువరించింది. వియత్నాంలోని దిగ్గజ వ్యాపారవేత్తల్లో

2..

## ఎన్నికల వేళ కష్టాల్లో కేజ్రీవాల్

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు కష్టాల పరంపర కొనసాగుతోంది. అరెస్ట్‌పై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మరోవైపు ఆప్ అవినీతిలో కూరుకుపోయిందని మంత్రి రాజ్‌కుమార్ రాజీనామా చేయడం సంచలనం రేపింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన సీఎం కేజ్రీవాల్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. జైల్లో ఉన్న సీఎం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. తన






అరెస్ట్ అక్రమమని కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ జరపడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని , తరువాత తేదీని ప్రకటిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టులో ఇప్పటివరకు ఊరట లభించలేదు. ఏప్రిల్ 15వ తేదీన కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల వేళ తీవ్ర కష్టాల్లో

2..

## మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత

## ఇరాన్‌కి జర్మనీ విమానాలు రద్దు, జాగ్రత్తగా ఉండాలన్న రష్యా..

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆ ప్రాంతంలోని అన్ని దేశాలు ఆందోళనకు గురవుతున్నాయి. ఇటీవల సిరియాలోని ఇరాన్ ఎంబసీపై ఇజ్రాయిల్ వైమానిక దాడుల నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఇజ్రాయిల్ దాడిలో ఇరానియన్ మిలిటరీ, ఖుద్స్ ఫోర్స్ టాప్ జనరల్‌తో పాటు మరో ఆరుగురు ఇరాన్ సైనిక అధికారులు మరణించారు. ఈ దాడి తర్వాత ఇజ్రాయిల్ తప్పకుండా ప్రతికారాన్ని ఎదుర్కొంటుందని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది.



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ బుధవారం మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ తప్పక శిక్షించబడాలి అని అన్నారు. అయితే, ఏప్రిల్ 1న సిరియా డమాస్కస్ దాడికి ఇజ్రాయిల్ బాధ్యత వహించలేదు. రంజాన్ తర్వాత ఎప్పుడైనా ఇరాన్, ఇజ్రాయిల్‌పై దాడికి

2..

## పాక్‌కు చేతకాని పక్షంలో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు భారత్ సిద్ధం

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ఉగ్రవాదం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పాక్‌పై మరోసారి రక్షణ మంత్రి తన మాటలతో దాడి చేశారు. దాయాది దేశం పాకిస్థాన్‌కు చేతకాని పక్షంలో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు సహకరించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఉన్నారు. ఉగ్రవాదాన్ని ఉపయోగించి భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తే పాకిస్థాన్ పరిణామాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. 'పాకిస్థాన్ అసమర్థంగా భావిస్తే, ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు సహకరించేందుకు భారత్ సిద్ధంగా



ఉంది' అని రక్షణ మంత్రి

2..

## బీజేపీకి వ్యతిరేకంగా పోస్టర్లు

చెన్నై మన జనప్రగతి ఏప్రిల్ 11:- లోక్‌సభ పోలింగ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో తమిళనాడులో అధికార డీఎంకే వర్సెస్ బీజేపీలా రాజకీయం నడుస్తోంది. ఇరు పార్టీలు కూడా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. తాజాగా తమిళనాట బీజేపీ టార్గెట్‌గా పోస్టర్ల ప్రచారం జరుగుతోంది. మోడీ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడిందంటూ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. తమిళనాడు వ్యాప్తంగా పలు చోట్ల ఈ పోస్టర్లు కనిపిస్తున్నాయి. 'స్కాన్ చేసి స్కామ్‌లని చూడండి' అంటూ పోస్టర్లపై రాసి ఉంది. "జీ పే" ని ప్రధాని ఫోటో మరియు క్యూఆర్ కోడ్ ఉంది. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడంతో మొబైల్ ఫోన్‌లో ఓ వీడియో ప్రత్యక్షమవుతోంది. ఎలక్టోరల్ బాండ్లు, కాగ్ నివేదికలో పేర్కొన్న అక్రమాలు, మౌళిక సదుపాయాల ప్రాజెక్టుల్లో అవినీతి మొదలైన వాటి గురించి వీడియో వివరిస్తోంది. బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రుణాలు రద్దు చేశారని పేర్కొంది. బీజేపీని తిరస్కరించి ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని ఓటర్లను వీడియోలో కోరడం గమనించవచ్చు.

# ప్రధాని సంచలన వ్యాఖ్యలు

యుద్ధప్రాంతంలో భద్రతకు హామీగా మారిందని ఉక్రెయిన్ యుద్ధంలో భారతీయులను స్వదేశానికి తిరిగి తీసుకురావడం గురించి మాట్లాడారునిన్న నేనున భారతదేశ దక్షిణ కొనలో ఉన్న తమిళనాడులో ఉన్నాను. అక్కడి ప్రజలు ఈసారి మోడీ ప్రభుత్వం కావాలని అంటున్నారు. ఈ రోజు నేను హిమాలయాల ఒడిలో బాబా కేథార్ మరియు బద్రీ విశాల్‌ల పాదాల చెంత ఉన్నారు. ఇక్కడ కూడా అదే ప్రతిధ్వనిస్తోంది. మరోసారి మోడీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గత 10 ఏళ్లో భారతదేశాన్ని గతంలో కన్నా మెరుగ్గా మార్చాం." అని ప్రధాని మోడీ అన్నారు.




7 దశాబ్ధాల తర్వాత జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు చేశామని, ట్రిపుల్ తలాక్‌కి వ్యతిరేకంగా చట్టం చేశామని, లోక్‌సభ-అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, జనరల్ వర్గానికి చెందిన పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని ప్రధాని వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు కూడా లేవని ఆరోపించారు. భారతీయులు తయారు చేసిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను మన సైనికులకు అందించింది బీజేపీ ప్రభుత్వమే అని చెప్పారు. నేడు ఆధునిక తుపాకులు, యుద్ధవిమానాలు, విమాన వాహక నౌకల వరకు ప్రతీది దేశంలోనే తయారు చేయబడుతోందని ప్రధాని చెప్పారు

# స్పందించిన చైనా

స్పందించింది చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి వ్యాఖ్యలను చైనా గుర్తించిందని అన్నారు. సుస్థిరమైన చైనా-భారత్ సంబంధాలు ఇరు పక్షాల ఉమ్మడి ప్రయోజనాలకు ఉపయోగపడుతాయని, ఈ ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి అనుకూలంగా ఉంటాయని మేము విశ్వసిస్తున్నామని ఆమె అన్నారు. 2020 గాల్వాన్ ఘర్షణ తర్వాత భారత్, చైనాల మధ్య సరిహద్దు సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో ఇరు దేశాలు కూడా భారీగా సైనిక సిబ్బందిని మోహరించింది. సైనిక దళాల ఉపసంహరణ కోసం ఇరు దేశాలు దౌత్య, సైనిక స్థాయి చర్చలు జరిపాయి.విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. సరిహద్దు సమస్య,



భారత్-చైనా సంబంధాల సంపూర్ణతను సూచించదని, దీనిని ద్వైపాక్షిక సంబంధాల్లో సరైన విధంగా నిర్వహించాలని అన్నారు. న్యూఢిల్లీ, బీజింగ్ దౌత్య, సైనిక మార్గాల ద్వారా సన్నిహిత సంభాషణలు కొనసాగుతున్నాయన్నారు. దీర్ఘకాలిక దృక్పథంతో ఇరు దేశాలు ద్వైపాక్షి సంబంధాలను నిర్వహిస్తున్నాయని, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, సహకారానికి కట్టుబడి ఉండాలని, విభేదాలను సక్రమంగా నిర్వహించాలని, ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరంగా ఉండేందుకు ఇండియా ఆ దిశగా పనిచేస్తుందని మేము ఆశిస్తున్నామని ఆమె అన్నారు.

# లక్ష కోట్ల భారీ స్కామ్..


ఒకరైన ట్రూంగ్ మై లాన్ ఏకంగా 12.5 బిలియన్ డాలర్ల అంటే భారత కరెన్సీలో ఏకంగా రూ. లక్ష కోట్ల కుంభకోణం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. వాన్ థిన్ ఫాట్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు ఛైర్ పర్సన్‌గా ఉన్న ట్రూంగ్ మై లాన్.. బ్యాంకులను మోసం చేసిన కేసులో దోషిగా తేలారు. దీంతో ఆమెకు వియత్నాం కోర్టు మరణశిక్షను విధించింది. అయితే వియత్నాంలోనే టాప్ పారిశ్రామిక వేత్తగా ఉన్న ట్రూంగ్ మై లాన్.. కేసులో కోర్టు ఏం తీర్పు వెలువరిస్తుందోనని ఆ దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపగా.. చివరికి ఆమెకు మరణశిక్షను కోర్టు ఖరారు చేసింది.వియత్నాంలోని సైగాన్ కమర్షియల్ బ్యాంకు-ఎస్‌సీబీలో.. ట్రూంగ్ మై లాన్‌కు దాదాపు 90 శాతం వాటా ఉంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సైగాన్ కమర్షియల్ బ్యాంకులో ట్రూంగ్ మై లాన్



భారీగా ఆర్థిక మోసాలకు పాల్పడ్డారు. 2018 నుంచి 2022 మధ్య ఏకంగా 916 ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి బ్యాంకు నుంచి 304 ట్రిలియన్ డాంగ్ (వియత్నాం కరెన్సీ)లు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అంటే మన భారత కరెన్సీలో వీటి విలువ రూ.లక్ష కోట్లు ఉంటుంది. 2019-2022 మధ్య ట్రూంగ్ మై లాన్ డ్రైవర్.. సైగాన్ కమర్షియల్ బ్యాంక్ హెడ్‌క్వార్టర్స్ నుంచి 4.4 బిలియన్ డాలర్ల నగదును ఆమె నివాసానికి తరలించినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఈ భారీ మోసం 2022లోనే బయటపడింది. దీంతో వెంటనే ట్రూంగ్ మై లాన్‌ను 2022 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. అప్పటినుంచి విచారణ జరుగుతుండగా.. తాజాగా వియత్నాం కోర్టు తుది తీర్పు వెలువరించింది.

# ఎన్నికల వేళ కష్టాల్లో కేజ్రీవాల్

ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది.ఢిల్లీ కేబినెట్ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ పార్టీకి, మంత్రి పదవికి రాజీనామా చేశారు. అవినీతిపై యుద్ధం అని అధికారం లోకి వచ్చిన ఆప్ తరువాత సిద్ధాంతాలను మర్చిపోయిందన్నారు రాజ్‌కుమార్ . అందుకే పదవి నుంచి తప్పుకుంటునట్టు తెలిపారు. కొద్దిరోజుల క్రితమై రాజ్‌కుమార్ ఆనంద్ ఇంట్లో ఈడీ సోదాలు జరిగాయి. ప్రజలకు సేవ చేసేందుకే తాను ఆప్‌లో చేరినట్టు చెప్పారు రాజ్‌కుమార్. కేజ్రీవాల్ కేబినెట్‌లో సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు రాజ్‌కుమార్. పార్టీలో ఎస్సీ నేతలకు గౌరవం లేదన్నారు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పటేల్‌నగర్ స్థానం నుంచి 30వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఆయన నవంబర్






2022లో ఢిల్లీ కేబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. లేబర్ ఎంప్లాయిమెంట్, కో ఆపరేటివ్ మంత్రితో పాటు పలు శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఈడీ అరెస్ట్ చేస్తుందనే భయంతోనే రాజ్‌కుమార్ రాజీనామా చేశారని ఆప్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అందరూ సంజయ్‌సింగ్‌లా ఉండరని అన్నారు. ఆప్ అవినీతిని రాజ్‌కుమార్ బయటపెట్టారని బీజేపీ విమర్శించింది. జైల్లో ఉన్న కేజ్రీవాల్ ప్రజల కోసం మరో సందేశాన్ని విడుదల చేశారు. రాజ్యాంగాన్ని రక్షించడం కోసం తాను జైల్లో ఉండడానికి సిద్ధమన్నారు. సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలని ఆప్ కార్యాలయాన్ని ముట్టడించారు బీజేపీ కార్యకర్తలు . బీజేపీ కార్యకర్తలపై పోలీసులు వాటర్

# మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత

తెగబడొచ్చనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో పలు దేశాలు తమ పౌరులకు కీలక ఆదేశాలు జారీ చేస్తున్నాయి. తాజాగా ఏప్రిల్ 13 వరకు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కి వెళ్లే లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానాలను నిలిపేస్తున్నట్లు ఆ సంస్థ గురువారం తెలిపింది. ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి టెహ్రాన్‌కి విమానాలను నడపకూడదని నిర్ణయించుకుంది.రష్యా తన పౌరుల్ని మిడిల్ ఈస్ట్, ముఖ్యంగా ఇజ్రాయిల్, లెబనాన్, పాలస్తీనా భూభాగాలకు వెళ్లొద్దని కోరింది. ఈ



ప్రాంతంలోని అన్ని దేశాలు సంయమనం పాటించాలని రష్యా కోరింది. మరోవైపు ఇరాన్ దాడి చేస్తుందనే వార్తల నేపథ్యంలో ఇజ్రాయిల్ పూర్తిగా అప్రమత్తమైంది. దక్షిణ గాజాలోని ఇజ్రాయిల్ దళాలను వెనక్కి రప్పించింది. ఇజ్రాయిల్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో బంకర్లను సిద్ధం చేస్తోంది. మరోవైపు జీపీఎస్ నావిగేషన్‌పై నియంత్రణ విధిస్తోంది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతూ.. మేము రక్షణ, దాడి రెండింటిలోనూ సంసిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

# భారత్ సిద్ధం

చెప్పారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ సింగ్ ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ కాలం గురించి కూడా మాట్లాడారు. తన తల్లి మరణించిన సమయంలో తనకు పెరోల్ కూడా ఇవ్వలేదని బీజేపీ సీనియర్ నేత గుర్తు చేసుకున్నారు. ఎమర్జెన్సీ సమయంలో మా అమ్మ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు నాకు పెరోల్ ఇవ్వలేదని, ఇప్పుడు వాళ్లు (కాంగ్రెస్) మమ్మల్ని నియంతలుగా పిలుస్తున్నారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.సరిహద్దు దాటి పారిపోయే ఉగ్రవాదులను హతమార్చేందుకు భారత్ దేశంలోకి ప్రవేశించేందుకు వెనుకాడబోదని రాజ్‌నాథ్ సింగ్ ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న కొద్దిరోజుల తర్వాత పాకిస్థాన్‌పై ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉగ్రవాదులను నిర్మూలించే ప్రయత్నంలో 2020 నుండి భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లో "లక్ష్యంగా హత్యలు" చేసిందని పేర్కొన్న ది గార్డియన్‌లో వచ్చిన నివేదికపై రక్షణ మంత్రి



వ్యాఖ్యలు వచ్చాయి. భారత్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ఉగ్రవాదులు ప్రయత్నిస్తే.. 'ఘుస్‌కే మారేంగే (మేము పాకిస్థాన్‌లోకి ప్రవేశించి వారిపై దాడి చేస్తాం)' అని రాజ్‌నాథ్ సింగ్ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే, భారత్ ఎప్పుడూ ఏ దేశంపైనా దాడి చేయలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. "భారత్ ఎప్పుడూ ఏ దేశంపైనా దాడి చేయలేదు లేదా ఏ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించలేదు. అయితే ఎవరైనా భారతదేశానికి లేదా దాని శాంతికి బెదిరింపులకు పాల్పడితే, వారిని విడిచిపెట్టం" అని ఆయన అన్నారు.రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాకిస్థాన్ తీవ్రంగా మండిపడింది. వాటిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు అని పేర్కొంది. పాకిస్థాన్ తనను తాను రక్షించుకునే సామర్థ్యాన్ని చరిత్ర చూస్తే తెలుస్తుందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# పులివెందుల అడ్డాలో తెదేపాకు ఒక అవకాశం ఇవ్వండి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 11:- పులివెందుల నియోజవర్గంలో ఎమ్మెల్యే  గా, మరియు కడప ఎంపీ గా తెలుగుదేశం పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి అని మారెడ్డి జోగిరెడ్డి విన్నవించారు ఎన్నికల ప్రచార భాగంగా గురువారం పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి),కడప పార్లమెంట్ అభ్యర్థి చడిపిరాళ్ల భూపేష్ రెడ్డి లను అఖండ మెజార్టీతో గెలిపించాలని బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి తొండూరు మండల టీడీపీ అధ్యక్షులు శివమోహన్ రెడ్డిలు మండలం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మండలం లో టీడీపీ నాయకులు మల్లెల నాగిరెడ్డి, అగడూరు మారుతీదేశాయ్ రెడ్డి,  తొండూరు జగన్మోహన్ రెడ్డి కంచిరెడ్డి,  విశ్వనాథ రెడ్డి మండలం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
12 -04-2024

# అది అక్రమమైన.. సక్రమమైన.. ఆయన చూసుకుంటారా..?

## కృష్ణ పరమాత్ముడిని నమ్ముకుని ఉరవేగుతున్నాడా

**ఆ బిల్డర్ కి అన్ని సాధ్యమేనా...!?**
**పట్టణ ప్రణాళిక విభాగం ఏం చేస్తుంది..?: స్థానికులు**

వివేకానంద నగర్ లో అక్రమ నిర్మాణాలకి కొదవ లేకుండా పోయింది. రూపాయి తక్కువవుతుంది అంటే చాలు హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ఉన్న నిర్మాణం కనుక.. వెనక ముందు ఆలోచించకుండా జనం ఎగబడి కొనేస్తున్నారు. కానీ అటువంటి నిర్మాణాలలో ఎన్నో లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. అటువంటి నిర్మాణాల వెనుక మహా మహులే ఉన్నారు అని తెలుసుకోలేక... ఫలానా బిల్డర్ ఎంతో కాలం నుంచి ఇదే ఫీల్డ్ లో ఉన్నాడు అని నమ్మిన జనం ఆ నిర్మాణాలకు కనీసం మున్సిపల్ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేవని తెలుసుకోలేకపోతున్నారు. అలాంటి వారి కోసం ప్రత్యేకంగా తెలుపబడుతున్న కథనం ఇది."

కూకట్పల్లి మన జన ప్రగతి ఏప్రిల్ 10
నియోజకవర్గం పరిధిలో ఎన్నో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న విషయం కొందరికి మాత్రమే విధితం. అటువంటి నిర్మాణాలను చిన్నచితికా బిల్డర్లు కాక పేరు మోసిన బిల్డర్లే అమాయకులను మోసం చేసి ఫలనా బిల్డింగ్ కి పూర్తి అనుమతులు ఉన్నాయని మభ్యపెట్టి అమ్మేయడం ఎంతో బాధాకరం. ఈ కోవకు చెందినవారే మన వివేకానంద నగర్ లోని ఫలానా బిల్డర్ అంటున్నారు అక్కడి స్థానికులు. వివరాల్లోకి వెళితే ఆయన కట్టే నిర్మాణాలు కొంతవరకు మాత్రమే పరిమితులను



తీసుకొని, తీసుకున్న పరిమితులకు పూర్తి విరుద్ధంగా భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలకు గురవకుండా మా కట్టడాలు ఉన్నాయి అనే ఒక నమ్మకం కల్పించి సామాన్య ప్రజలకి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఆ కాలంలో ఆ శంకరుడు ఏమి ఆశించకుండా ప్రపంచాన్ని అంతటిని కాపాడితే.. ఈ కాలంలోని ఉమా శంకరుడు, శ్రీ 'కృష్ణుడు' సహాయంతోటి ఇటువంటి కార్యాచరణకు పూనుకున్నాడని స్థానికులు అనుకుంటున్నారు. అదే విధంగా శంకరుడి ఆజ్ఞలకు బసవయ్య తోడైనట్లుగా ప్రస్తుతం ఉన్న శంకరుడికి పట్టణ ప్రణాళిక విభాగం లోని కొందరు అధికారులు తోడై అంతా మేము చూసుకుంటాము నీకు నచ్చిన విధంగా నువ్వు నిర్మించు అని బాధ్యతలు స్వీకరించినట్లుగా స్థానికులు గుసగుసలాడుతున్నారు. అది ఎంతవరకు నిజమో, ఆ పట్టణ ప్రణాళిక విభాగానికి ప్రత్యేకంగా ఏమైనా ముడుపులు చెల్లిస్తున్నారా త్వరలోనే బహిర్గతం అవుతుంది అనుకుంటున్నారు.
ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే బిల్డర్ల నిర్మాణాలకు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా అడ్డుకట్ట వేస్తారా లేక ఇలానే ప్రోత్సహిస్తారా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సర్జరీ మధ్యలో డ్రోన్ ద్వారా 'స్టెమ్' తరలింపు

**కర్ణాటకలో వినూత్న ప్రయోగం**
**దేశంలో తొలిసారి**

బెంగుళూర్ మన జనప్రగతి ఏప్రిల్ 11:- వైద్య రంగంలో డ్రోన్ల వినియోగాన్ని విస్తృతం చేసేందుకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) వినూత్న ప్రయోగాన్ని నిర్వహించింది. శస్త్రచికిత్స మధ్యలో.. రోగి నుంచి సేకరించిన కణజాలాన్ని డ్రోన్ ద్వారా మరో ఆసుపత్రికి తరలించి, పరీక్షలు చేయించింది. ఐ-డ్రోన్ ప్రాజెక్టు కింద ఐసీఎంఆర్ ఈ ప్రయోగాన్ని చేపట్టింది. కర్ణాటకలోని కర్కలా పట్టణంలో డాక్టర్ టీఎంఏ పాయ్ ఆసుపత్రిలో బుధవారం ఒక వ్యక్తికి శస్త్రచికిత్స నిర్వహించారు. అతడి నుంచి కణజాలాన్ని సేకరించి,. అందులో కేన్సర్ ఉందా? అన్నది నిర్ధారించుకునేందుకు డ్రోన్ ద్వారా దాన్ని మణిపాల్‌లోని కస్తూర్బా మెడికల్ కాలేజీకి తరలించారు. 37 కిలోమీటర్ల దూరంలో ఉన్న మణిపాల్ హాస్పిటల్‌కు కేవలం 15 నిమిషాల్లోనే ఆ డ్రోన్ చేరుకుంది. రోడ్డు మార్గంలో అయితే దాదాపు 60 నిమిషాలు పట్టేదని ఓ అధికారిక ప్రకటనలో పేర్కొంది. కస్తూర్బా గాంధీ హాస్పిటల్‌కు నమూనా చేరుకోగానే అక్కడి నిపుణులు దానిని విశ్లేషించిన అనంతరం రిపోర్టును మెయిల్ ద్వారా టీఎంఏ రోటరీ పాయ్ ఆసుపత్రికి పంపారు. ఆ రిపోర్ట్ ఆధారంగా అక్కడి వైద్యులు రోగికి శస్త్రచికిత్సను పూర్తిచేశారు. దేశంలోనే ఇలాంటి ప్రయోగం జరగడం ఇదే మొదటిసారి.'రోగి ఒక యువకుడు.. ఆపరేషన్ థియేటర్‌లో ఉండగా కణజాల నమూనాలను



హిస్టోపాథాలజీ పరీక్షల కోసం పంపారు... కణజాలం ప్రాణాంతకం కాదని సమాచారం అందడంతో శస్త్రచికిత్సను ముగించారు' అని ఐసీఎంఆర్ సైంటిస్ట్ సుమిత్ అగర్వాల్ పేర్కొన్నారు. సాధారణ పరిస్థితులలో శస్త్రచికిత్స నిర్వహిస్తున్న ఆసుపత్రిలోనే ఇటువంటి పరీక్షలు నిర్వహిస్తారు. అయితే కర్కల ఆసుపత్రి గ్రామీణ ప్రాంతం కావడంతో అవసరమైన ల్యాబొరేటరీ సౌకర్యాలు లేవని ఆయన తెలిపారు.'హిప్ ప్రాంతం నుంచి వైద్యులు టిష్యూలను బయటకు తీసి, డ్రోన్‌ను ఉపయోగించి సమర్థవంతంగా రవాణా చేశారు.. 37 కి.మీ దూరాన్ని 15-20 నిమిషాల్లో చేరుకుంది.. దీనికి రోడ్డు మార్గంలో 50-60 నిమిషాలు పడుతుంది' అని సుమిత్ అన్నారు.వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, ఆరోగ్యపరిరక్షణ రంగాల్లో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా అత్యవసర సమయంలో వ్యాక్సిన్లు, ఔషధాలు, కీలక సామాగ్రిని మారుమూల ప్రదేశాలకు చేరవేయడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పాథాలజీ నమూనాలను పరిమిత వసతులున్న చిన్న ఆసుపత్రుల నుంచి పెద్ద ఆసుపత్రులకు డ్రోన్ల ద్వారా తరలించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ల సాయంతో ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, మణిపుర్, నాగాలాండ్‌లోని మారుమూల ప్రాంతాలకు వైద్య సామాగ్రి, టీకాలు, ఔషధాలను ఐసీఎంఆర్ చేరవేసింది. తొలిసారిగా కోవిడ్ టీకాలను 2021లో మణిపూర్, నాగాలాండ్, అండమాన్ నికోబార్ దీవులకు పంపారు. ఢిల్లీలో బ్లడ్ బ్యాగ్‌ను కూడా డ్రోన్ సాయంతో పంపారు.

# రైతుల నుంచి లంచం డిమాండ్
# విద్యుత్తుశాఖ ఇంజినీర్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష

ఆదిలాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 11:- లంచం తీసుకోవటం నేరం. అయినా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల నుంచి లంచం డిమాండ్ చేస్తున్నారు. చేతిలో పైసలు పడనిదే ఫైల్ కదలనివ్వటం లేదు. దీంతో సామాన్యులు అడినంతా ఇచ్చుకోలేక.. పనుల్లో కదలికలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి వేధింపులు భరించలేని కొందరు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. తాజాగా రైతుల నుంచి లంచం డిమాండ్ చేసిన ఓ విద్యుత్ శాఖ ఉన్నతాధికారికి కోర్టు జైలు శిక్ష విధించింది. నాలుగేళ్ల జైలు శిక్ష, రూ. 30 వేల ఫైన్ విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మకు చెందిన గాండ్ల కన్నమయ్య ప్రభుత్వం తత్కాల్ స్కీం ద్వారా వ్యవసాయ భూములకు




విద్యుత్తు సరఫరా చేస్తుందని తెలిసి మరికొంత మంది రైతులతో కలిసి 2010 అక్టోబరు 12న అప్లయ్ చేసుకున్నారు. అది స్థానిక అధికారుల నుంచి ఆదిలాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ రేగుంట స్వామికి చేరడంతో వెళ్లి ఆయన్ను కలిశారు. దీంతో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే రూ.30 వేలు లంచం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. అంత మొత్తం ఇచ్చుకోలేమని చెప్పడంతో రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పాడు.దీంతో రైతులు 2010 నవంబరు 18న ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రైతుల నుంచి స్వామి రూ.15 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని.. కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులో కరీంనగర్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించి స్వామికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. కోర్టు తీర్పు పట్ల బాధితరైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎపీ కూటమిలో ఏం జరుగుతోంది
# ఐక్యతారాగమా..? రెబల్ పోటీయా?

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 11:- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో అసలు ఏం జరుగుతోంది? ఏపీలో నామినేషన్ గడువు దగ్గర పడుతోంది. కూటమి నేతల్లో ఆగ్రహ జ్వాలలు ఇంకా చల్లారలేదు. అసంతృప్తులను చల్లార్చేందుకు కూటమి నేతలు ఉమ్మడిగా ప్రచారం మొదలెట్టినా.. ఎక్కడో ఓ దగ్గర లుకలుకలు తప్పడం లేదు. కొన్నిచోట్ల టికెట్ దక్కలేదని, మరోచోట రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో కేడర్ అయోమయంలో ఉంది. ఇంతకీ.. కూటమిలో అసమ్మతి చల్లారేనా? ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పొత్తు, సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ప్రకటన మొదలు.. ఇప్పటివరకూ పలు నియోజకవర్గాల్లో అసమ్మతి పూర్తిగా చల్లారలేదు. కొన్నిచోట్ల కేడర్ పెద్దయెత్తున నిరసనలు, రాజీనామాల నేపథ్యంలో ఒకరిద్దరు అభ్యర్థులను మార్చింది టీడీపీ అధిష్ఠానం. జనసేనలోనూ కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ దక్కక నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ అసంతృప్తులను చల్లార్చేందుకు ఉభయగోదావరిజిల్లాలో కూటమి ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. అసంతృప్తనేతలతో మాట్లాడి బుజ్జగించే ప్రయత్నం చేస్తోంది.కడపజిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వింత పరిస్థితి నెలకొంది. చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థిని తానేనంటూ టీడీపీ నేత బాల సుబ్రహ్మణ్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు టీడీపీ నేత చెంగల్రాయుడు కూడా ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థిపై చంద్రబాబు పునరాలోచన చేస్తారని చెబుతున్నారు. దాంతో ఇద్దరు నేతల ప్రచారంతో తెలుగు తమ్ముళ్లలో అయోమయం నెలకొంది. తూర్పు గోదావరిజిల్లా అనపర్తిలో బీజేపీ అభ్యర్థి, మాజీ సైనికుడు శివరామకృష్ణంరాజు బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. అయితే శివరామకృష్ణం రాజు ప్రచారాన్ని టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. ఎన్నికల నామినేషన్ పత్రాలు దాఖలు చేసేవరకూ టీడీపీ కండువా మెడలో వేసుకోవద్దంటూ వాగ్వాదానికి దిగారు. దాంతో కండువా తీసేసి ప్రచారం చేశారాయన. మరోవైపు తనకే టికెట్ కేటాయిస్తారంటున్నారు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అయితే అభ్యర్థి ఎవరైనా వైసీపీని ఓడించడమే లక్ష్యమంటున్నారు బీజేపీ నేత శివరామకృష్ణం రాజు.నెల్లూరుజిల్లా కావలిలోనూ రెబల్ రాజకీయం హీటెక్కింది. టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డ పసుపులేటి సుధాకర్.. స్వతంత్రంగా బరిలో దిగాలని డిసైడయ్యారు. టికెట్ విషయంలో టీడీపీ తనను మోసం చేసిందని.. తానూ గెలిస్తే సొంత నిధులతో కావలిని అభివృద్ధి చేస్తానన్నారు సుధాకర్. పశ్చిమ గోదావరిజిల్లా తణుకులో జనసేనకు విడివాడ రామచంద్రరావు ఝులక్ ఇచ్చారు. టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న ఆయనతో పార్టీ నేతలు చర్చలు జరిపినా టీడీపీ అభ్యర్థి రాధాకృష్ణతో కలిసి పనిచేయటానికి ముందుకురాలేదు. పవన్ తణుకు పర్యటనలో ప్లే కార్డులు పట్టుకుని నిరసన చేశారు విడివాడ అనుచరులు. గెలిచే టికెట్స్ త్యాగం చేస్తారా? వారాహియాత్రలో ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేదంటూ ప్లే కార్డులను ప్రదర్శించారు. ఇక ఇలాంటి అసమ్మతుల జాబితాలో గతంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన మహిళా నాయకురాలు గిడ్డి ఈశ్వరి కూడా ఉన్నారు. 2019లో టీడీపీ తరపున ఓడిపోయినప్పటికీ ఆ పార్టీనే నమ్ముకుని ఈ ఐదేళ్లు పనిచేశారు. అయితే అనూహ్య పరిణామాల మధ్య ఉపాధ్యాయ వృత్తి నుంచి రిటైర్ అయిన కిల్లు వెంకట రమేష్ నాయుడుకి టికెట్ కేటాయించింది తెలుగుదేశం. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు గిడ్డి ఈశ్వరి. బుధవారం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో బహిరంగంగానే ప్రకటించారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా నిలబడి పాడేరును చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇస్తానన్నారు.

# శ్రీశైలంలో ముగిసిన ఉగాది మహోత్సవాలు

శ్రీశైలం మన జనప్రగతి ఏప్రిల్ 11:-
ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నిజరూప అలంకార రూపంలో ఆశీనులై భ్రమరాంబికాదేవి అమ్మవారికి అశ్వవాహనాధీసులైన శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులకు అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్పూరహారతులిచ్చారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు భాజాభజంత్రీలు బ్యాండ్ వాయిద్యాల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు ఆలయ ప్రకరోత్సవం గావించారు.ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీ శైలంలో ఐదు రోజుల పాటు జరిగిన ఉగాది మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం నిజారూప అలంకార రూపంలో శ్రీ భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నిజారుప అలంకార రూపంలో ఆశీనులైన భ్రమరాంబికాదేవి అమ్మవారికి అశ్వవాహనాధీసులైన శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులకు అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్పూరహారతులిచ్చారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
12 -04-2024

# వైయస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

**వేలూరు శ్రీనివాసరెడ్డి**

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 11:- సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శుక్రవారం జరగబోయే పులివెందుల నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైయస్ షర్మిల రెడ్డి చేస్తున్న బస్సు యాత్రలో భాగంగా పులివెందుల నియోజకవర్గం లోను బస్సు యాత్ర ఉంటుందని దీనిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పులివెందుల నియోజకవర్గం లో ముందుగా వేంపల్లిలో 10: 30 గంటలకు బస్సు యాత్ర ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి వేముల మండల కేంద్రంలో 12: 30 బస్సు యాత్ర ఉంటుంది. అనంతరం పులివెందులలో 4 గంటల వరకు విరామ సమయం ఉంటుందన్నారు. 4 :30 గంటలకు లింగాల మండల కేంద్రంలో బస్సు యాత్ర ఉంటుంది. 5:30 గంటల కు సింహాద్రిపురము మండల కేంద్రంలో ఈ బస్సు యాత్ర కొనసాగనుంది .అనంతరం 6: 30 నుంచి 9 వరకు పులివెందులలో బస్సు యాత్ర కొనసాగుతుందని వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు ఈ బస్సు యాత్రకు పులివెందుల సర్కిల్లో కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని ఎన్నికలను ఉద్దేశించి వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడతారని పేర్కొన్నారు.




# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 11:-



మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం 197వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సతీమణి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బి ర్ అంబేద్కర్ కి వారు ఆదర్శప్రాయులని చెప్పారు ఆనాడు వారు చేసిన త్యాగాల వల్లే నీరు అందరూ ఎంతో విద్యావంతులవుతున్నారని సమాజంలో మంచి చెడుల గురించి ఆలోచిస్తున్నారని ఈ తరం వారు వారిని ఆదర్శంగా తీసుకొని సరైన పద్ధతిలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి మహనీయులు వర్ధంతి కార్యక్రమం చేయడం ఎంతో ఆనందకరమైన విషయమని చెప్పారు భవిష్యత్తులో యువత వీరిని ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని సూచించారు కార్యక్రమంలో నూరు భాషా సంఘం చైర్మన్ ఓ రసూల్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జేఏసీ కన్వీనర్ చంద్రమౌళి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 11:- పులివెందుల పట్టణంలోని లోని ఈద్గాలో రంజాన్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ముస్లిం సోదరులు అంతా నెల రోజులపాటు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పవిత్ర ఉపవాస దీక్షలను రంజాన్ పర్వదిన సందర్భంగా ముగించారు. గురువారం ఉదయం ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. పట్టణంలోని ఈద్గాలతో పాటు మసీదులలో కూడా ముస్లిం సోదరులు ప్రార్థనలను నిర్వహించారు. ఎక్కడ చూసినా వేలాదిమంది ముస్లిం సోదరులు ఆయా మసీదులలో ఈద్గాలలో అల్లాను ప్రార్థిస్తూ ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం వారి వారి ఇళ్ల వద్ద స్నేహితులు బంధువులతో రంజాన్ పండుగ వేడుకలను జరుపుకొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ఈదుల్ ఫితర్ రంజాన్


పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 11:- భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ రంజాన్ ను ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాసం ఉండి జరుపు కునే ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండటంతో ఉదయం 8.30 గంటలకు ఇండ్ల నుండి కొత్త బట్టలు ధరించి ఈద్గా నామజుకు బయల్దేరి వెళ్లారు.అక్కడ హాఫీజ్ మొహమ్మద్ ఫరూక్ రంజాన్ పండుగ యొక్క ఆవశ్యకత, దాన ధర్మాలు, ఫిత్ర ,ఉపవాస దిక్షల యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.ప్రార్థనలో ఖురాన్ పఠనం అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం శుభ కాంక్షలు తెలుపుకున్నారు.



# ఎన్డీయే కూటమి గెలుపుకు ప్రజలు సహకరించాలి

**టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు**

ప్రొద్దుటూరు, మన జన ప్రగతి ఏప్రిల్ 11, ఎన్డీయే కూటమి గెలుపుకు ప్రజలు సహకరించాలని టిడిపి కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక 21వ వార్డులో సాకం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రేమ్ కుమార్ రెడ్డి దాదాపు 50 కుటుంబాలు టిడిపి లో చేరాయి. వీరందరికీ వారు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముందుగా కడప పార్లమెంటు టిడిపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ విజన్ వున్న నాయకుడు చంద్రబాబు ను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వివరించారు. కడప ఎంపీ లుగా పలు దఫాలుగా ఒకే కుటుంబం నుండి అభ్యర్థులు గెలిచినా అభివృద్ధి శూన్యమని, అందుబాటులో వుండరని విమర్శించారు. కానీ తనను గెలిపిస్తే ప్రజలకు కడపలో అధిక శాతం అందుబాటులో వుండి కడప పార్లమెంటు పరిధిలో అభివృద్ధి కోసం తన గళాన్ని వినిపిస్తానని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మే 13న ఎన్నికలు జరగనున్నాయని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వారి, భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడిగా ఆయన బాటలో అభివృద్ధి చేస్తారని భావించి ప్రజలు జగన్ మోహన్ రెడ్డి కి అధికారం కట్టబెడితే ప్రజలకే కాక కనీసం ఎమ్మెల్యే లకు కూడా అందుబాటులో లేని దుస్థితి ఏర్పడిందన్నారు. కానీ చంద్రబాబు నాయుడును, టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే తాము ప్రజలకు అందుబాటులో వుండి అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం



# రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ముస్లింల పవిత్ర పండగ రంజాన్ పురస్కరించుకొని మండలపరిదిలోహెూన్నూర్,గోవిందవాడ,కల్లూహెూల్ల,దేవగిరి,ఉద్దేహాల్,బొమ్మనహాల్,ఉంతకల్,శ్రీధరఘట్ట,సింగెపల్లి,గోనెహాల్,ఎలాంజీ,మరి అనేక గ్రామాలలో గురువారం ఈద్గాలో మందిరమంలో ప్రత్యేక ప్రార్థనలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మత పెద్దలకు,ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ (ఈదుల్ ఫితర్) ఒకరికి ఒక్కరు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చెప్పారు.అల్లా అనుగ్రహం కోసం 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండడం గొప్ప విషయమన్నారు.ఇస్లాం అంటే మత సామరస్యానికి ప్రతీక అని ప్రతీ ఒక్కరు ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని మత పెద్దలు కోరారు.ఆ అల్లా చల్లని దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.సందేశం అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.



# కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ని కలిసిన మైనార్టీ

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 11:- మండల కేంద్రమైన యాడికి నుండి రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ యువకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాడికి తెలుగుదేశం మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, తెలుగుదేశం మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, చాందు, పూల షాప్ అమీర్, వలి, అచ్చు కట్ల మహబూబ్ బాషా, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, టౌన్ ప్రెసిడెంట్ వెనిగండ్ల ఆదినారాయణ, తాంద్ర విక్రమ్, మాయ కుంట్ల నారాయణస్వామి, లియో క్లబ్ విశ్వనాథ్ రామచంద్ర, లక్ష్మణ్ నాయక్, రామచంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఆ నలుగురు పాత్ర పోషిస్తున్న యాడికి మే ఐ హెల్ప్ యు

**యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 11:- మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివసిస్తున్న కందికుంట రామకృష్ణ భార్య కందికుంట శాంతాకుమారి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వీరికి కూతుర్లు గాని కొడుకులకు గాని ఎవరు లేని కారణంగా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం అందుకున్న యాడికి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. కొడుకులు కూతుర్లు లేనివారికి అన్ని తామై అంత్యక్రియల కార్యక్రమం చేస్తున్న మీ సేవలు ఎనలేనివని కందికుంట రామకృష్ణ మరియు ఆయన బంధువులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి,గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ,బడిగింజల వేణు,కాంతమ్మ ,సాకరే శంకరప్ప పాల్గొనడం జరిగింది.**



# తెదేపా ఇంచార్జ్ అస్మిత్ రెడ్డిని కలిసిన మైనార్టీ యువకులు

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 11:- మండల కేంద్రమైన యాడికి నుండి రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ యువకులు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాడికి తెలుగుదేశం మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, తెలుగుదేశం మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, చాందు, పూల షాప్ అమీర్, వలి, అచ్చు కట్ల మహబూబ్ బాషా, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, టౌన్ ప్రెసిడెంట్ వెనిగండ్ల ఆదినారాయణ, తాంద్ర విక్రమ్, మాయ కుంట్ల నారాయణస్వామి, లియో క్లబ్ విశ్వనాథ్ రామచంద్ర, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# అభివృద్ధి,సంక్షేమం కావాలంటే మళ్లీ జగనే రావాలి

**మెట్టు విశ్వనాథ్ రెడ్డి**

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 11:- కణేకల్ మండల పరిధిలో నాగేపల్లి, ఎన్.హనుమపురం,తుంభిగనూరు, గ్రామంలో ఇంటింటా మెట్టు ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి ప్రారంభించారు,పలు గ్రామంలో పర్యటించిన అయన స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి “ఇంటింటికి మెట్టు” కార్యక్రమం భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు వివిధ గ్రామ ప్రజలు పూలదండలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేస్తూ, ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కి మరియు,అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ వేసి వేయంచి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలు కోరారు,ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 18న నామినేషన్ వేయనున్న నారా లోకేష్

మంగళగిరి మన జనప్రగతి ఏప్రిల్ 11:- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 18వ తేదీన నామినేషన్ వేయనున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎదుట దాఖలు చేయనున్నారు. తనను ఈసారి మంగళగిరి ప్రజలు ఆశీర్వదిస్తారని, తనపై ప్రజలకు నమ్మకం ఉందని నారా లోకేష్ తెలిపారు. కాగా ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడనుంది. నోటిఫికేషన్ వెలువడిన తొలి రోజే లోకేష్ నామినేషన్ వేయనుండటం విశేషం. 2019 ఎన్నికల్లో నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. ఈ నెల 18వ



తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి పెద్దయెత్తున పార్టీ అభిమానులు, కార్యకర్తలు హాజరు కానున్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

**మురుగుడు లావణ్య**



మంగళగిరి మన జనప్రగతి ఏప్రిల్ 11:- మంగళగిరి నిడమర్ రోడ్లోని అరవిందా హైస్కూల్ ఆవరణలో రంజాన్ పర్వదినాన్ని పరిష్కరించుకొని గురువారం ముస్లిం మహిళ సోదరీమణులు, ముస్లిం సోదరులు వేరువేరుగా రంజాన్ సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్ద రంజాన్ ఈద్ నమాజ్ జరిపించారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపీ అసెంబ్లీ అభ్యర్థిని మురుగుడు లావణ్య, సత్యం దంపతులు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలతో కలిసి ఈద్ నమాజులో వేర్వేరుగా పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం లావణ్య ముస్లిం మహిళ సోదరీమణులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని, ఆలింగనం చేసుకుని, పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థిని లావణ్య మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర, సోదరీమణులు ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనాల కలయికే రంజాన్ మాసం అన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులు మూన్ క్యాలెండర్ ప్రకారం తొమ్మిదో మాసంను రంజాన్ మాసంగా జరుపుకుంటారన్నారు. ఈ మాసంలోనే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఖురాన్ గ్రంథం అవతరించిందన్నారు. ఖురాన్ లో ప్రకారం నియమ నిష్టలతో, క్రమశిక్షణ, ఐక్యమత్యం, పేదలకు సేవ చేయాలనే సద్గుణాలతో రంజాన్ మాసం అంతా ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదర, సోదరీమణుల కోరికలు నెరవేరాలని ఆమె ఆకాంక్షించారు. అల్లా దీవెనలు ఎల్లప్పుడు వారిపై ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

# నూరి ఫాతిమా ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు





గుంటూరు మన జనప్రగతి ఏప్రిల్ 11:- పురస్కరించుకొని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా మరియు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆధ్వర్యంలో ఈస్ట్ ఎమ్మెల్యే కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మరియు వివిధ శాఖల చైర్మన్లు డైరెక్టర్లు వార్డు ఇన్చార్జులు ,వార్డు ప్రెసిడెంట్లు, జంబో కమిటీ సభ్యులు ,క్లస్టర్ ఇంచార్జిలు , కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు పవిత్ర రంజాన్ సందర్భంగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా ఆధ్వర్యంలో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి నూరి ఫాతిమా మాట్లాడుతూ ఆ అల్లా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ రంజాన్ వేడుకలలో వైయస్ఆర్సీపీ నాయకులు రేగండ్ల హుస్సేన్ డోంగ్లి కోటా రాందాస్, షంషేర్ పాల్గొన్నారు

# టిడిపిలో చేరిన జగన్ సన్నిహితుడు

**నారా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిక**

తాడేపల్లి మన జనప్రగతి ఏప్రిల్ 11:- మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. లోకేష్ నినాదానికి ఆకర్షితులైన వివిధ పార్టీల నేతలు యువనేత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి జగన్ సన్నిహితుడు, మంగళగిరి రూరల్ మండలం కురగల్లు గ్రామానికి చెందిన ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు కట్టెపోగు బసవరావు ఆధ్వర్యంలో 10మంది టిడిపిలో చేరారు. జగన్ కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖపట్నం వరకు బసవరావు 2వేల కి.మీ.లు పాదయాత్ర చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేధించి ఎస్సీ కమిషన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలో దళితుల అభివృద్ధి సాధ్యమని నమ్మి తాము టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు. వీరితో పాటు తాడేపల్లి రూరల్ ఉండవల్లి గ్రామానికి చెందిన లంకా భువన శేషగిరి చరణ్, కే.ఫణిశర్మ ఆధ్వర్యంలో 20 మంది పార్టీలో చేరారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ%ొా% ఎస్సీల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్ అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో 188 దళితులను ఊచకోత కోశారు. దళితులను చంపిన డోర్ డెలివరీ చేసిన అనంతబాబు లాంటి వారిని పక్కనబెట్టుకున్నారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో మూల దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దళితులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో దళితులకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తామని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం స్వయం ఉపాధి రుణాలు అందజేస్తామని లోకేష్ పేర్కొన్నారు.



# చంద్రబాబు రోజుకు ఒక మాట మారుస్తారు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 11:- ఆంధ్రప్రదేశ్‌లో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే ఘన విజయం అన్నారు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి.. కోడ్ వచ్చిన తర్వాత ఈసీ ఏ పార్టీ మీద ఎక్కువ కేసులు ఉన్నాయో చూడండి.. వైసీపీకి ఎక్కువగా ఎలక్షన్ కమిషన్ నుంచి నోటీసులు వస్తున్నాయి.. కేసులు బుక్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే మాదే విజయం అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఇక, నాలుగు అయిదు నెలల పాటు అభ్యర్థుల ఎంపికపై వైసీపీ కసరత్తు చేసింది.. ఇప్పుడు అభ్యర్థుల మార్పు ఎందుకు ఉంటుంది..? అని ప్రశ్నించారు. అభ్యర్థుల మార్పు గందరగోళం అంతా టీడీపీ కూటమిలోనే ఉందన్న ఆయన.. వాళ్లను కవర్ చేసుకోవడానికి సోషల్ మీడియాలో వైసీపీపై టీడీపీ కూటమి తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.. నలుగురు వ్యక్తులు వచ్చరని వైసీపీలో అభ్యర్థుల మార్పు ఉండదని స్పష్టం చేశారు సజ్జల.., చంద్రబాబు రోజుకు ఒక మాట మారుస్తారు అని దుయ్యబట్టారు సజ్జల.. చంద్రబాబు నాలుగు ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇస్తున్నారన్న ఆయన.. వాలంటీర్ వ్యవస్థపై నమ్మకం ఉంటే.. ఇన్నాళ్లు చంద్రబాబు మాట్లాడిన మాటల సంగతి ఏంటి? అని నిలదీశారు. వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు తప్పుగా మాట్లాడారు.. తాము అధికారంలోకి వస్తే తీసివేస్తా అన్నారు.. ఇప్పుడు ఆ వ్యవస్థనే కొనసాగిస్తా అంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తప్పిదారి అధికారంలోకి వస్తే ఇప్పుడు ఉన్న వాలంటీర్లను తీసివేసి.. జన్మభూమి కమిటీ సభ్యులతో నింపుతారని ఆరోపించారు. అయితే, రాష్ట్రంలో ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టంగా ఉంది.. తిరిగి వైసీపీ అధికారంలోకి రాబోతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు.. రాజీనామా చేసిన వాలంటీర్లు ప్రచారంలో ఉంటే అడిగే హక్కు టీడీపీకి ఎక్కడి? అని నిలదీశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.



# దివ్య సుగుణాల పరిమళభరిత సారమే.. “ఈద్-ఉల్-ఫితర్”

కడప మన జనప్రగతి ఏప్రిల్ 11:- దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే.. “ఈద్-ఉల్-ఫితర్” (రంజాన్ పర్వదినం) వేడుక ప్రత్యేకత అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా సందేశమిచ్చారు.

నగరంలోని బిల్టప్ సర్కిల్ లోని అమీనియా ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా గౌరవ తిథులుగా హాజరయ్యారు.రంజాన్ ప్రార్థనలు ముగిసిన అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. తెలిసో తెలియకో ఏడాదిపాటు చేసిన తప్పు లను సమూలంగా కడిగేసే అవకాశం పవిత్రమైన రంజాన్ మాసంలో లభిస్తుందన్నారు. ఈ సృష్టి ధనదాన్యాలు, ఇతర సౌకర్యాలు అన్నీ దైవం ఇచ్చేనవేనని.. భూమిపై మనదంటూ ఏమీ ఉండదని, కానీ మనిషి అజ్ఞానంతో అన్నీ తానే సాధించినట్లు భ్రమ పడుతున్నాడని.. వాటిలో ఏ ఒక్కటి తిరిగి తీసుకు వెళ్లలేదని తెలుసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మత గురువులు (మౌల్వి) ముష్టి న్యామతుల్లా సాహెబ్, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, యువ నాయకులు షేక్ ఉమర్, నాయకులు అర్షద్ బాషా, ఆసిఫ్ భాష, అల్లాబకాష్, గులాం తారిఖ, మైనారిటీ నాయకులు సుభాన్ బాషా, షేక్ జమీల్, వేర్హౌస్ కార్పొరేషన్ చైర్మన్ కరిముల్లా, మాస్టర్ అహ్మద్, కలాం,స్థానిక కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ మహమ్మద్ రఫీ చాక్లెట్ గౌస్ అలీ అక్బర్ షంషేర్ కమల్ భాష, ఇతర మైనారిటీ, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు హాజరయ్యారు.

